గ్రామీణ వైద్యశాలలకు నూతన శోభ

- కొత్త భవన నిర్మాణాలతో తీరిన కష్టాలు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు
- పల్లె ప్రజలకు మెరుగైన వైద్యసేవలు


నూతనంగా రూపుదిద్దుకున్న అమరావతి సీహెచ్‌సీ


పెదకూరపాడులో నిర్మాణం పూర్తి చేసుకున్న సీహెచ్‌సీ

పెదకూరపాడు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో పెదకూరపాడు నియోజకవర్గం విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానాలు అభివృద్ధి అనవాలుగా నిలుస్తున్నాయి. పూర్తి పల్లెటూరు వాతవరణం కలిగిన నియోజకవర్గంలో కార్పొరేట్ వైద్య సేవలు అందించే దిశగా అడుగులు పడుతున్నాయి. దీంతో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు.

రూ.11.89 కోట్లతో సీహెచ్‌సీల నిర్మాణం

పెదకూరపాడులోని 30 పడకల ఆసుపత్రి గత కొంత కాలంగా శిధిలావస్థకు చేరింది. దీంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీఎంఐడీసీ ద్వారా నూతన సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.8.69 కోట్ల నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం నిర్మాణం సైతం పూర్తి అయింది. త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. అమరావతి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.3.20 కోట్లతో అభివృద్ధి చేశారు. నిర్మాణాలు పూర్తి అయ్యాయి. సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

రూ.14.30 కోట్లతో నూతన భవన నిర్మాణాలు

పెదకూరపాడు నియోజకవర్గంలో ఏళ్ల తరబడి ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాలు అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వైద్యశాలల దుస్థితిని గమనించి నాడు- నేడు కింద నియోజకవర్గంలోని పీహెచ్‌సీలను రూ.14.30 కోట్లతో అభివృద్ధి చేశారు. బెల్లంకొండ, చింతపల్లి, దొడ్లేరు గ్రామాల్లో నూతన పీహెచ్‌సీలకు రూ.9.75 కోట్లతో నిర్మించేందుకు శంఖుస్థాపనలు చేశారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇదే విధంగా నియోజకవర్గంలోని అత్తలూరులో రూ.1.80 కోట్లు, అచ్చంపేటలో రూ.2 కోట్లతో నూతన పీహెచ్‌సీలు నిర్మించారు.అవి కూడా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. అచ్చంపేట పీహెచ్‌సీని ప్రారంభించారు. పెదకూరపాడు మండలంలోని 75తాళ్ళూరు గ్రామంలో రూ.30లక్షలతో, క్రోసూరు పీహెచ్‌సీని రూ.50 లక్షలతో, బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో పీహెచ్‌సీ మరమ్మతులకు రూ.19 లక్షలతో నాడు-నేడు కింద అభివృద్ధి చేశారు.

రూ.9.62 లక్షలతో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు

పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 55 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను రూ.9.62 కోట్లతో నిర్మించారు. వాటిలో 70 శాతం పూర్తి చేశారు. మిగిలినవి పనులు జరుగుతున్నాయి. నియోజకవర్గం అవిర్భావం నుంచి గత ప్రభుత్వం వరకు ఎన్నడు జరగని అభివృద్ధి వైద్యరంగంలో జరగడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పల్లె ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి రావడంతో పట్టణ ప్రాంతాలకు వెళ్లడం మానేశారు.

విప్లవాత్మక మార్పుకు నాంది



వైద్య రంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికాం.పెదకూరపాడు నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధి జరిగిందంటే అది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే.పెదకూరపాడు నియోజకవర్గ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని రూ.8.69 కోట్లతో నిర్మించాం. అలానే మిగిన పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలను అభివృద్ధి చేశాం.ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో అభివృద్ధి చేశాం. పేద ప్రజలు సర్కారు దవాఖానాకు వచ్చి ఉచితంగా వైద్యసేవలు పొందుతున్నారు.

–ఎమ్మెల్యే నంబూరు శంకరరావు,ఎమ్మెల్యే, పెదకూరపాడు

ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది



నూతన సామాజిక ఆరోగ్య కేంద్ర నిర్మాణం పూర్తి అయింది. అందులో సరిపడా సిబ్బంది కూడా పుష్కలంగా ఉన్నారు. త్వరలోనే ప్రారంభిస్తారు. ఇకపై అన్ని అధునిక సేవలు అందుబాటులోకి వస్తాయి. పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు సమకూర్చింది.

–డాక్టర్ గుంటూరు రవివర్మ, సూపరింటెండెంట్, పెదకూరపాడు సీహెచ్‌సీ

చరిత్రలో జరగని అభివృద్ధిని చూశాం



పెదకూరపాడు చరిత్రలో ఏన్నడూ లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుంది. పెదకూరపాడులో నూతన వైద్యశాలను కలలో కూడా ఇక్కడ ప్రజలు ఊహించలేదు. వైద్యరంగంలో విప్లవత్మక మార్పులు వచ్చాయి. ఇంటికే వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నారు. పల్లెటూరులో అధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. పెదకూరపాడు ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

–బెల్లంకొండ మీరయ్య, ఎంపీపీ, పెదకూరపాడు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై భాజాపా ప్రచారం

అమరావతి: విశాల భారతదేశానికి ప్రధాని నరేంద్రమోదీ దశ, దిశ చూపే సమర్థుడని పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఆలోకం సుధాకర్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక అమరేశ్వరాలయం వద్ద ప్రజాపోరు–2 కార్యక్రమంలో భాగంగా పార్టీ ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో ప్రచారం చేయటానికి ప్రజాపోరు–2 కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి నేతృత్వంలో నియోజవర్గంలోని ఐదు మండలాలలో తొమ్మిది రోజులపాటు గ్రామ గ్రామాన ప్రచార రథాలతో ప్రచారం నిర్వహిస్తాయన్నారు. ఈ ప్రజాపోరులో తనతో పాటు జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు, ఒంగోలు జిల్లాల ఇన్‌చార్జిలు కొక్కెర శ్రీనివాస్, ఎం.రవిశంకర్, రైల్వే జోనల్ మెంబర్ గోరంట్ల సత్యనారాయణ, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ మద్ది రాత్రి నారాయణ, జిల్లా ఓబీసీ అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు, పల్నాడు జిల్లా కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బంకా సువార్త, జిల్లా కార్యవర్గ సభ్యులు నేరెళ్ల హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెదకూరపాడు నియోజవర్గ కోకన్వీనర్ నేలపాటి జయకుమార్, అమరావతి మండల భాజాపా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరావు, అచ్చంపేట మండల అధ్యక్షులు పడకండ్ల లక్ష్మాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

నేటినుంచి జగన్నాథుని వార్షిక బ్రహ్మోత్సవాలు

ముప్పాళ్ళ: మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో వేంచేసి యున్న సుభద్ర బలభద్ర సహిత శ్రీ జగన్నాథ స్వామి వారి పుష్కర కుంభాభిషేక వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 22 నుంచి 26 వరకు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. 22న స్వామి వారికి పంచామృత అభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణం, 23న భగవద్గీత పారాయణం, సాయంత్రం శ్రీరాధాకృష్ణుల కల్యాణ మహోత్సవం, 24న గ్రామ బలిహరణ, విష్ణు సహస్ర నామ పారాయణం, సాయంత్రం గరుడ వాహన ఊరేగింపు, కోలాటం, 25న స్వామి వారికి చక్రస్నానం, వసంతోత్సవం, 26న పుష్కర కుంభాభిషేకం, పూర్ణాహుతి, 26న గరుడ ధ్వజ అవరోహణ, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

బీసీ సదస్సును విజయవంతం చేయండి


పెదకూరపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు


క్రోసూరులో పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పెదకూరపాడు: క్రోసూరులో జరిగే బీసీ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. పెదకూరపాడులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బీసీ ఆత్మీయ సదస్సుకు సంబంధించి సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బీసీలకు ఎంతో మేలు జరిగిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో బీసీలకు పెద్ద పీట వేశారన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా నరసరావుపేట పార్లమెంట్ సీటు బీసీలకు కేటాయించి సామాజిక న్యాయానికి సీఎం జగన్ అర్థం చెప్పారన్నారు. పెదకూరపాడు నియోజకవర్గానికి తొలిసారిగా వస్తున్న నసరావుపేట పార్లమెంట్ ఇన్‌చార్జి అనిల్‌కుమార్ యాదవ్‌కు ఘన స్వాగతం పలకాలని కోరారు. బీసీ సదస్సుకు రాజ్యసభ సభ్యులు, బీసీ ఉద్యమ నాయకులు ఆర్.కృష్ణయ్య, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ముదిరాజు కార్పొరేషన్ చైర్మన్ నారాయణ ముదిరాజు, జంగం కార్పొరేషన్ చైర్మన్ ప్రసన్న, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, పెదకూరపాడు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సోమినాయుడు హాజరవుతారన్నారు. గురువారం పీసపాడు గ్రామం నుంచి క్రోసూరు వ్యవసాయ మార్కెట్ వరకు మధ్యాహ్నం 3 గంటలకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం బీసీ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మండలపార్టీ కన్వీనర్ షేక్ షరీఫ్, వైస్ ఎంపీపీ షేక్ బాషా, సచివాలయ కన్వీనర్ మాగులూరి అనిల్ కుమార్, బి.హనుమంతరావు, బీసీ సెల్ నాయకులు యామర్తి మస్తాన్, సుభాని, బత్తుల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు: క్రోసూరులో గురువారం సాయంత్రం 4 గంటలకు మార్కెట్ యార్డులో నిర్వహించే వైఎస్సార్‌సీపీ బీసీ ఆత్మీయ సదస్సు ద్వారా ఎన్నికల శంఖారావాన్ని పూరిద్దామని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. క్రోసూరులో బీసీ ఆత్మీయ సదస్సు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ సభ్యుడు షేక్ జమీలాగఫూర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి

అచ్చంపేట: ఈ నెల 22న క్రోసూరు మార్కెట్ యార్డులో జరిగే బీసీల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఆయన కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్లంకొండ: క్రోసూరు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో గురువారం సాయంత్రం నియోజకవర్గ స్థాయిలో బీసీ ఆత్మీయ సదస్సును నిర్వహించన్నుట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. బుధవారం మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో బీసీ సదస్సు నిర్వహణపై చర్చించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సత్తెనపల్లి: బాల్య వివాహాలు అన్ని విధాలా అనర్థమని, చట్టరీత్యా నేరమని అడిషనల్ సీడీపీఓ టి సంతోష్ కుమారి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు.

తరగతి గదిలో ఎల్‌సీడీ టీవీ చోరీ

అమరావతి: మునగోడు జెడ్పీ హైస్కూల్‌లో ఏడవ తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించే ఎల్‌సీడీ టీవీ చోరీకి గురైన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ వైద్యసేవలు

రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు


రక్త పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో గత ప్రభుత్వ హయంలో జగిగిన అభివృద్ధిని ప్రస్తుతం జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకొని చూడాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని ఏరియా వైద్యశాలలో పూర్తి స్థాయిలో ఆధునికీకరించిన రక్త పరీక్షా కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పేద వర్గాలు ప్రభుత్వ ఏరియా వైద్యశాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బయట ఎంతో ఖర్చుతో కూడుకున్న రక్త పరీక్షలను ఏరియా వైద్యశాలలో ఉచితంగా చేస్తారని ఆయన వివరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ బి.లక్ష్మణరావు, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డాక్టర్ కొత్త రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

మాతృభాష పరిరక్షణకు కృషి చేయాలి



పెదకూరపాడు: మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెదకూరపాడు జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ అన్నారు. బుధవారం పెదకూరపాడులోని జెడ్పీ పాఠశాల నందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష అభివృద్ధికి కృషి చేసిన గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు సబ్జెక్టుపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

మాజీ సీఎం రోశయ్య విగ్రహం వద్ద చెత్త తొలగింపు

సత్తెనపల్లి: పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఏపీ మాజీ సీఎం, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య విగ్రహం ముందు చెత్త కుప్పను బుధవారం నిల్వ చేశారు. ఇది గమనించిన స్థానిక ప్రచార సాధనాల ప్రతినిధులు ఫోటో తీసి రోశయ్యకు అవమానం అంటూ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు. ఇది గమనించిన పురపాలక అధికారులు తక్షణమే స్పందించి అక్కడి చెత్త కుప్పను వెంటనే తొలగింపచేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి క్లీన్ చేయించినందుకు పలువురు ఆర్యవైశ్యులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం



నకరికల్లు: తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజలందరిపై ఉందని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ మోహన్‌రావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మండలంలోని చేజర్ల గ్రామంలోని ఎస్‌వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లభాషపై మమకారంతో మాతృభాషను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. మాతృభాషలోనే భావ వ్యక్తీకరణ, భావ అవగాహన సులభంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్.ఫాహిం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు లలిత, మల్లిక, వెంకటరావు, సుందరరావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం



సత్తెనపల్లి: పెట్రోల్ పోసుకుని మహిళ ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్.మస్తాన్‌వలి, షేక్ రహమతున్ దంపతులు హోటల్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అప్పులు పెరగడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో రహమతున్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించింది. స్థానికులు సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ప్రజల చెంతకే మెరుగైన వైద్యసేవలు

సత్తెనపల్లి: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 23వ వార్డు కౌన్సిలర్ ఆకుల రమేష్ అన్నారు. పట్టణంలోని 9వ సచివాలయం పరిధిలోని 23, 24 వార్డు ప్రజలకు పాత శాలిపేట సచివాలయం నందు బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ జి ధర్మసింగ్ శాస్త్రి, డాక్టర్ టి సుష్మ, డాక్టర్ ఎం విద్య, డాక్టర్ సీహెచ్ మధుబాబులు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 403 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎన్.సాంబశివరావు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకగా ఫిరోజి ఋషీంద్రుల వారి బ్రహ్మోత్సవాలు


పూజల్లో మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: పట్టణంలో శ్రీ ఫిరోజి ఋషీంద్రుల వారి 135వ బ్రహ్మోత్సవాలను మంగళవారం రాత్రి భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు బ్రహ్మోత్సవాల్లో భాగంగా 25 వార్డులో పులహరి బానోజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిరోజి ఋషీంద్రుల వారి ప్రభను ప్రారంభించారు. స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

క్రోసూరు: రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, శిక్షణా మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 27న నిర్వహించే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ టెస్ట్–24కు ఆసక్తి గల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుధవారం క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బీవీ రమాదేవి తెలిపారు. ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు.

అట్టహాసంగా అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

కార్యక్రమాలకు హాజరైన పలువురు ముఖ్య నేతలు


రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అనిల్ కుమార్ యాదవ్, మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో రూ.1.48 కోట్లతో వివిధ అభివృద్ధి భవనాలను రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ పీ.అనిల్ కుమార్ యాదవ్, పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరి శంకర్రావు, ఎమ్మెల్సీ ఏసురత్నం, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ యాదవ్, సత్తెనపల్లి ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావులు బుధవారం రాత్రి ప్రారంభించారు. రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని మాజీ మంత్రి అనిల్‌మార్ యాదవ్, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి అంబటి రాంబాబు, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విల్లేజ్ హెల్త్ క్లినిక్ ను ఎమ్మెల్సీ ఏసురత్నం, రూ.65 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మంత్రి అంబటి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌లు ప్రారంభించారు. ముందుగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌లను భారీ గజమాలతో స్థానిక నాయకులు సత్కరించారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, ఎంపీపీ ఎలవర్తి పాటి షేక్ జైబూన్‌బీ, సత్తెనపల్లి, రాజుపాలెం జెడ్పీటీసీ సభ్యులు సంకటి నాగేశ్వరమ్మ, దొంతిరెడ్డి సునీతరెడ్డి, నాయకులు పక్కాల సూరిబాబు, కొండ్రకుంట వెంకటేశ్వర్లు, కళ్ళం విజయ భాస్కరరెడ్డి, సర్పంచ్ ఏకుల మనీషా, ఎంపీటీసీ నక్కా పద్మావతి, పల్లె గాబ్రియేలు, చల్లా శ్రీనివాసరావు, కొమెర శివశంకర్, కొమెర వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణను అలవరచుకోవాలి

ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామకృష్ణ


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రామకృష్ణ

సత్తెనపల్లి: విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సత్తెనపల్లి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డాక్టర్ కొత్త రామకృష్ణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 55వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ప్రిన్సిపాల్ రామచంద్రరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కొత్త రామకృష్ణ మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ కాలేజీలోనే చదివానని, అప్పట్లో ఇన్ని వసతులు ఉండేవి కావన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యారంగానికి ఎంతైనా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకుని రావాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయునికి ప్రత్యేక పూజలు


ఎమ్మెల్యే శంకరరావును సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

పెదకూరపాడు: గారపాడులోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పునఃప్రతిష్టా మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ పీఠం నిర్వాహకులు డాక్టర్ శ్రీపతి బాల కృష్ణామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోమాల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కంకణాల స్వర్ణకుమారి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మాగులూరి అనిల్, హనుమంతరావు, కంకణాల శివాజీ, తదితరులు పాల్గొన్నారు.